
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
మంగళవారం 04
ఫిబ్రవరి 2025



## ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి



## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో

# తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించే విషయంలో జరిగిన అన్యాయానికి నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శ్రేణులతో కలిసి దగ్ధం చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అసలు కేటాయింపులే లేకపోవడం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చూపిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో మంత్రి తుమ్మల కామెంట్స్.. బడ్జెట్ లో తెలంగాణ పట్ల మోడీ - మిగతా2లో



## అడవులు లేనిది.. అభివృద్ధి లేదు..

# అభివృద్ధి చెందలేం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు - మిగతా3లో



## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వేంసూర్ మండలం చిన్న మల్లెల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు పుచ్చకాయల రాజేశ్వర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేరినారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 14 నెలలో అవుతుందని, పార్టీ అభివృద్ధిని చూసి ప్రజలకు చేసే సేవలు చూసి,వారికి వారుగా స్వయంగా కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ప్రతి నిరుపేద కోరుకునేది అభివృద్ధి చెందటం, సంక్షేమలు అందటంవారికి కావాలి. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలక మల్లయ్య, వీరప్రోలు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

సర్కార్ సవతి తల్లి ప్రేమ

మోడీ సర్కార్ బడ్జెట్ రాజకీయ ప్రయోజనాలకు పెద్ద పీట పోలవరం మాదిరి తెలంగాణ లో సాగు నీటి ప్రాజెక్ట్ కు ప్రాధాన్యం ఇవ్వలేదు.

తెలంగాణ లో సాగునీటి ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లకు నిధులు కేటాయించలేదు..

కేంద్ర బడ్జెట్ తెలంగాణ పట్ల వివక్ష పూరితంగా ఉంది..

బీజేపీ పాలిత ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చారు..

.....సీఎం రేవంత్ ఢిల్లీ లో ప్రధాని కేంద్ర మంత్రులను కలసి విజ్ఞప్తి చేసినా వివక్ష చూపారు.

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి చేసిన అన్యాయం పట్ల పార్టీ పిలుపు తో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వనైనది. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయింపులో ఈ రకమైన వివక్ష చూపించడం సరైనది కాదని, కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అధికారాల్లో అనుయయా రాష్ట్రాలకు ఏ విధంగా రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల రాష్ట్రాలకు వరాలు కురిపించి అదే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రామైన తెలంగాణకు తీవ్ర అన్యాయాన్ని మిగిల్చి ఈ రకమైన వివక్ష చూపించటం తగదని కేంద్ర కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర నుంచి పన్నుల ద్వారా డబ్బులు చెల్లిస్తూ ఉంటే కనీసం కట్టిన పన్నులలో సగం కూడా రాష్ట్రానికి కేటాయించకపోవడం ఇది వివక్ష కాదా అని ప్రశ్నించారు, మా ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి వర్గం అనేకసార్లు కేంద్ర ప్రభుత్వ మంత్రులను ప్రధానమంత్రిని కలిసి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని నిధులు కేటాయించాలని అడిగినా కానీ కనీసం రావలసిన నిధులు కూడా కేటాయించకపోవడం తెలంగాణ రాష్ట్రంపై చూపిస్తున్న వివక్షకు ఇదే నిదర్శనమని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తీరని అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత సాక్షిగా వారి విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర పక్షాన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించి మా నిరసనను తెలియజేస్తున్నాం ఇకనైనా మీ అలసత్వాన్ని వీడి రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయబద్ధంగా రావలసిన నిధులను కేటాయించాలని లేని పక్షాన తెలంగాణ రాష్ట్రం నుంచి ఖచ్చితంగా మీకు తగిన శాస్తి జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, టీపీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి,జిల్లా మహిళా, సేవాదళ్, మైనారిటీ అద్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు చామకూరి వెంకటనారాయణ, రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, షేక్ రషీద్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బోజెడ్ల సతీష్, దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, యర్రం బాలగంగాధర్ తిలక్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, స్వర్ణ నరేందర్, కొమ్మినేని రమేష్, భూక్యా బాలాజి నాయక్, రఘునాధపాలెం



అడహాక్ కమిటీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్, నగర మైనారిటీ, ఐ ఎన్ టి యు సి అద్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్, వాసిం భాయ్, మహమూద్, జిల్లా %ాదీజ% సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, బోయిన వేణు,డివిజన్ అద్యక్షులు దొడ్డా ప్రవీణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, బచ్చలికూర నాగరాజు, కాళంగి కనకరాజు, యడవల్లి నాగరాజు, కిలారి అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్ ,కిలారి వెంకటరమణ, షేక్ పాషా, బడేమియా, పర్వత శ్రీనివాస్, రజి భాయ్, జహీర్ భాయ్, బెజ్జం గంగాధర్, భిక్షపతి రాథోడ్,జాని, యశ్వంత్,భద్రరెడ్డి, పొదిలి హరనాథ్, తూములూరి లక్ష్మీనరసింహారావు, కలవకుంట్ల గోపాల్, పమ్మి అశోక్, బందేల నాగార్జున, పందిరి అంజయ్య, ఉరుకొండ చంద్రిక, బలుసు లక్ష్మి, గొడుగు రమాదేవి, సాధే శంకర్, మరియు జిల్లా నలుమూలలు నుండి విచ్చేసిన బ్లాక్, మండల పట్టణ అద్యక్షులు, ప్రస్తుత మాజి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు.. అభివృద్ధి చెందలేం

-మొదటిపేజీ తరువాయి

కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు.

ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళు తున్నామన్నారు.

అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు.

వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి



సంపూర్ణ%శీ%గా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారిచేయనైనది.

బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు.

ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలువారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్– ఇన్స్పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.

## మల్లీడి నరసయ్య మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం





ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ వాస్తవ్యులు మల్లీడి వెంకన్న తండ్రి మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్ మల్లీడి అరుణ గారి మామ నరసయ్య సోమవారం ఉదయం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మల్లీడి వెంకన్నను చరవాణిలో పరామర్శించి, వారి తండ్రి మృతిపట్ల సంతాపం తెలిపారు. మల్లీడి నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లీడి వెంకన్నకు పలువురు పరామర్శలి : మల్లీడి నరసయ్య పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్ ముదిగొండ మాజీ ఎంపీపీ హరిప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, వాకదాని కోటేశ్వరరావుతో పలువురు బిఆర్ఎస్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించి, అనంతరం మల్లీడి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

**-బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 30 కుటుంబాలు.**

సత్తుపల్లి ఫిబ్రవరి3 ప్రజా జ్యోతి.





కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వేంసూర్ మండలం చిన్న మల్లెల గ్రామానికి చెందిన 30 కుటుంబాలు పుచ్చకాయల రాజేశ్వర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేరినారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 14 నెలలో అవుతుందని, పార్టీ అభివృద్ధిని చూసి ప్రజలకు చేసే సేవలు చూసి,వారికి వారుగా స్వయంగా కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ప్రతి నిరుపేద కోరుకునేది అభివృద్ధి చెందటం, సంక్షేమలు అందటంవారికి కావాలి. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అర్హత కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలక మల్లయ్య, వీరప్రోలు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**-హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం**
**-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం**

పాలేరు ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి





అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి




తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇదే క్రీడస్పూర్తిలో జాతీయ స్దాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

## శేషగిరిరావు విగ్రహానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర..





తల్లాడ, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం మిట్టపల్లి సెంటర్ లో ఖమ్మం డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ రాయల వెంకట శేషగిరి రావు విగ్రహా నిర్మాణ పనులకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన రాయల వెంకట శేషగిరి రావు సేవలను కొని యాడారు. అనంతరం వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాస రావు, బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి దుగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యకులు గరిడేపల్లి వెంకటేశ్వరావు, పార్టీ జోనల్ ఛైర్మెన్ లు దిరిశాల దాసురావు, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, మాజీ సర్పంచులు, మువ్వా మురళీ, కృష్ణార్జున రావు, శేఖర్ బాబు, శివారెడ్డి, వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, సొసైటీ డైరెక్టర్‌లు, మాజీ ఎంపీటీసీ ఆదూరి శ్రీను, ముత్తరెడ్డి, పాపులు, రఘు , నారపోగు జమలయ్య, చల్లా వెంకటేశ్వరావు, మాగంటి నాగులు, పార్టీ యువజన నాయకులు చలపతి రెడ్డి, సంగసాని శ్రీను, పమ్మి కృష్ణారావు పాల్గొన్నారు.

## చౌక దుకాణాలకు ఇచ్చే సన్న బియ్యన్ని పరీశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల . నాగేశ్వరరావు





పాలేరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు, విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు అందించే సన్న బియ్యంని సివిల్ సప్లై ద్వారా స్థానిక మార్కెట్ యార్డులోని గోడౌన్ లలో నిల్వ చేస్తున్నారు. అట్టి నిల్వలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి జిల్లాలో రైతులకు ఉపయోగ పడేవిధంగా గోదాములను నిర్మిస్తామన్నారు .ప్రభుత్వం ఇప్పటకే 25 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సేకరించిందని ఆయన తెలిపారు. 5లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు ఉండగా కొత్తగా మూడు లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకునే గోదాముల నిర్మాణం చేపట్టబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ధాన్యం ఎక్కువ పండించే ప్రాంతాల్లో గోదాముల నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు నందిని విక్రమార్క ని సత్కరించిన ఆత్మ కమిటీ డైరెక్టర్లు





మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర పట్టణంలో భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం నందు నూతనగా నియమితులు అయినా ఆత్మ కమిటీ డైరెక్టర్‌లు దుంప వెంకటేశ్వర రెడ్డి, అల్లాడి గోపాలరావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు లక్ష్మిలి బిమల్లు నందిని విక్రమార్కబిని కలసి. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు లిమల్లు భట్టి విక్రమార్కతమను ఆత్మ కమిటీ డైరెక్టర్లు గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీ కోసం కష్ట పడ్తమని అన్నారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క కి శాలువా కప్పి చిరు సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరం శెట్టి కిషోర్ జహంగీర్పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వీనిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కలిసిన దగ్గుల నాగిరెడ్డి..



తల్లాడ, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):

జనగామ జిల్లా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డిని తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడా లచ్చిరెడ్డి కలిశారు. సోమవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో బంధుత్వం ఉండటంతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి



పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం, ముత్యాల గూడెం గ్రామానికి చెందిన నాగెల్లి. రామయ్య ఇటీవల అనారోగ్యం తో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సురేష్ నాయక్ సోమవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వారికి కుటుంబాని కి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు ప్రద్యుమ్న చారి, మున్సిపాలిటీ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, కొక్కు రాజు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చినటువంటి దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

– అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. డివిజన్లో చెత్త చదరం వేసి అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయించాలని ఆ ప్రదేశం వారు వచ్చి అర్జీ ఇవ్వగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించి శుభ్రపరిచారా చర్యలు చేపట్టాలని సానిటరీ సూపర్వైజర్ని కమిషనర్ ఆదేశించడం జరిగింది రెవెన్యూ సంబంధించిన కంప్లైంట్ రాగా అవి అక్కడే పరిష్కారం అయ్యేలా ఆ కంప్లైంట్స్ ఉండగా రెండు తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆర్వో కి చెప్పగా అక్కడే వాటికి పరిష్కారం చూపడం జరిగింది .టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ కంప్లైంట్స్ రాగా వాటిని ఫీల్డ్ విజిట్ చేసి పరిష్కారం చూడాలని ఇ ఇ,ఏసీపీ కి చెప్పరు.

## మీ రాక మాకెంతో సంతోషం..!

– మంత్రి పొంగులేటికి ఆరెంపుల గ్రామస్తులు పూల బోకేలతో ఘన స్వాగతం

పాలేరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి



సర్ నమస్తే సర్. థాంక్యూ సర్ మా ఊరు వచ్చినందుకు. అంటూ ఒక్కొక్కరూ ఒక్కో పూల బొకేతో ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామ పర్యటనకు వచ్చిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఘన స్వాగతం పలికారు. మీ రాక మాకెంతో సంతోషం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అది చూసిన మంత్రి పొంగులేటి మీ ఆదర అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను కలిసి వారికి అభినందన లు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన పలువురు లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దలు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు







– హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

– తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

– కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం

పాలేరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన, న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం





– అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

– స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపు అంశం మా దృష్టిలో ఉంది

– రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పాలసీ రూపొందించే పనిలో ఉన్నాం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డిని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన, మొదటి ప్రాధాన్యతలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు, సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది. రాష్ట్ర వ్యాప్త పాలసీతో పాటు, ఖమ్మంలోని స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అంశంను కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని, వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతి తో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

# నెరవేరిన ఐదేళ్ల రైతుల కళ. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి ఒక్కరికి లబ్ధి మట్టా.



సత్తుపల్లి ఫిబ్రవరి3 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి వెంగళరావు ఓపెన్ కాస్ట్ గని విస్తరణలో గత ఐదేళ్ల క్రితం భూములు కోల్పోయిన సన్నా, చిన్నకారు రైతులకు రావలసిన నష్టపరిహారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల కృషితో ఎట్టకేలకు నష్టపరిహారం రావడంతో రైతుల కల నెరవేరింది. ఐదేళ్ల నుంచి ఈ నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులకు గత రెండు రోజుల క్రితం నష్టపరిహారం డబ్బులు రావడంతో భూనిర్వాసిత రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లు విరిసింది. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన దాదాపు 25 మందిసన్న, చిన్న, కారు రైతులకు చెందిన ఒక్కొక్క రీ భూమి రెండు, మూడు కుంటల చొప్పున గత ఐదేళ్ల క్రితం జెవిఆర్.ఓ.సి 2 విస్తరణలో దాదాపు నాలుగు ఎకరాల ఆరు కుంటలు భూమిని కోల్పోవాల్సి వచ్చింది. వీరంతా సన్న,చిన్న కారు కూలీ రైతులు నాటి నుండి తాత, ముత్తాత లు సంపాదించిన ఈ భూమిని సాగు చేసుకుంటూ వస్తున్నారు. నాడు నష్ట పరిహారం ఇస్తానని చెప్పి మా భూములు తీసుకున్నారు,తప్ప సింగరేణి రెవిన్యూ కార్యాలయాలు చుట్టూ తిప్పించుకున్నారే తప్ప నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్లినా, నాడు పెద్ద పెద్ద రైతులకు నష్టపరిహారం ఇచ్చారు తప్ప మాలాంటి సన్నా చిన్న రైతులను పట్టించుకోలేదని, మేము పడే బాధలు సైతం స్థానిక కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నాటినుండి మా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడానికి ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకుఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లి ఎట్టకేలకు భూములు కోల్పోయిన 25 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల రూపాయలు చొప్పున మరికొందరికి, ఎనిమిది లక్షల రూపాయలు వరకు కూడా ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. ఇట్టిచెక్కులను కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేంద్రగౌడ్ ఓసి లో భూములు భూములు కోల్పోయి సన్న చిన్న కారు రైతులకు అందించారు. గత ఐదేళ్ల నుండి ఓసి లో భూములు కోల్పోయి నానా రకాల ఇబ్బందులు పడుతున్న సన్న చిన్న కారు రైతులుకి ఎట్టకేలకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి కృషి, పట్టుదలతో ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా సహాయ సహకారాలతో భూనిర్వాసిత రైతులకు ఐదేళ్ల తర్వాత నష్టపరిహారం రావడంతో బాధిత రైతుల్లో కళ్ళల్లో ఆనంద భాష్పాలు ఎల్లు విరిశాయి. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లనుఓసీ లో భూములు కోల్పోయన రైతులు ఆనందోత్సవంతో సన్మానం చేసి వారికి అభినందనలు తెలియజేశార. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని, ప్రజలు గెలిపించుకున్న పార్టీ వారికి కచ్చితంగా సముచిత న్యాయం జరుగుతుందని ఎన్నో సంవత్సరాల నుంచి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు కానీ మా దృష్టికి వచ్చిన తర్వాత అనేకసార్లు కలెక్టర్, సింగరేణి అధికారులను కలిసి రైతులకు నష్టపరిహారం అందించే వరకు పోరాటం చేశామని, ఈరోజు వారి కళ్ళలో ఆనందం చూసి సంతోష్ పడ్డాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు ఉడతనేని అప్పారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

గత నెల 17 తేదీన క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మరణిం చిన అస్సాం విజయ్ (తల్లైవ) కుటుంబ సభ్యులను సోమవారం తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వర్గీయ విజయ్ ఇంటి వద్దకు వెళ్లి, పరామర్శించి వారికి మనోస్థైర్యం కల్పిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటానని వారి కుటుంబానికి క్రికెట్ పోటీల నిర్వాహకులు విజేతలకు అందించ డానికి ఉంచిన ప్రైజ్ మనితో మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రకటించిన దాతలు, మొదటి బహుమతి బానోత్ శ్రీనివాస్ మాజీ ఎం.పి.పి, రెండవ బహుమతి దాత చెన్న మోహన్ రావు మాజీ సర్పంచ్, మూడవ బహుమతి దాత మాదాసు ఉపేందర్ రావు మాజీ ఎం.పి.టి.సి మరియు శ్రీమతి బారి వెంకటమ్మ వీరభద్రం (మాజీ సర్పంచ్ కూసుమంచి), నాలుగవ బహుమతి దాత మోదుగు వీరభద్రం మాజీ ఎం.పి.టి.సి పెతికసింగారం, బెస్ట్ బౌలం బ్యాట్స మెన్ దాత దండ్యాల లక్ష్మణ్ రావు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దాత షేక్ షఫీ బహుమతులు అందించిన దాతలను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్, జొన్నలగడ్డ రవి కుమార్, మాదాసు ఉపేందర్ రావు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రెడ్డి, అర్వపల్లి జనార్ధన్, మరియు క్రికెట్ పోటీల నిర్వహణ కమిటీ సభ్యులు మొహమ్మద్ రఫీ, కొండ మహిపాల్, చెన్న నవీన్ కుమార్, సండ్ర రవీంద్ర ప్రసాద్, అబ్దుల్ ముఖిద్ (పటేల్) తదితరులు పాల్గొన్నారు.

# టి వరల్డ్ షాపును ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





పాలేరు ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండల కేంద్రము పరిధిలోని నాయుడుపేట సర్కిల్లో నూతనంగా ఏర్పాటు చేసిన టీ వరల్డ్ షాపు ఓనర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన షాపును సోమవారం తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరల్డ్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టితోలకాలు జరిగితే చర్యలు తప్పవు ఎస్సై హరిత



కల్లూరు ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):

మండలం లో ఎటువంటి అను మతులు లేకుండా మట్టి తోలుతున్న ఏపీ 16 టిపి 2223 నెంబర్ గల టిప్పర్ ని అదుపులోకి తీసుకొని మైనింగ్ అధికారులకు అప్పగి ంచినట్లు ఎస్సై హరిత తెలియజేశారు. మండలం లో మట్టి, ఇసుక అను మతులు లేకుండా రవాణా జరిగిన ట్లయితే పోలీస్ వారికి తెలియ జేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచు తామని ఎస్సై తెలిపారు.